COMMUNIST PARTY OF INDIA (MARXIST)
Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది: 29.01.2021

# కాలయాపన చేయకుండా నిరుద్యోగభృతి ఇవ్వాలి

ఒకట్రెండు రోజుల్లో నిరుద్యోగభృతిని ముఖ్యమంత్రి ప్రకటిస్తారని కేటీఆర్ ప్రకటించడాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆహ్వానిస్తోంది. అధ్యయనం మరియు రాష్ట్రాల సందర్శనపేరుతో కాలయపాన చేయకుండా తక్షణమే నిరుద్యోగభృతిని అమలు చేయాలని కోరుతున్నది.

రాష్ట్రంలో రోజురోజుకు నిరుద్యోగం పెరుగుతున్నది. 2018 ఎన్నికల సభల్లో సీఎం కేసీఆర్ నిరుద్యోగులకు ప్రతి నెలా నిరుద్యోగభృతి ఇస్తామని హామీ ఇచ్చి, తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చారు. రెండేళ్ళు గడిచినా నేటికీ ఆ హామీ నెరవేరలేదు. రాష్ట్రంలో ఉద్యోగవకాశాలు ఆశించిన స్థాయిలో లేవు. నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు లేక కుటుంబాలకు భారమౌతున్నారు. ఇప్పటికే 11 లక్షల మంది ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్‌ల్లో తమ పేర్లు నమోదు చేసుకోగా, మరో 9 లక్షల మంది నమోదు చేసుకోకుండా ఉన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామన్న మాట నిలబెట్టుకోలేదు. కేంద్రం తెచ్చిన నోట్లరద్దు, జీఎస్టీ, కోవిడ్‌లో చిన్నపరిశ్రమల మూత తధితర కారణాల వల్ల ఉన్న ఉద్యోగాలు కూడా పోయి అనేక మంది రోడ్డునపడ్డారు.

ఇప్పటికైనా గంపెడాశతో ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు రు. 5వేల నిరుద్యోగ భృతిని ప్రకటించి, కాలయాపన చేయకుండా 2021జనవరి నుండే అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని సీపీఐ(ఎం) కోరుతున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**
రాష్ట్ర కార్యదర్శి

COMMUNIST PARTY OF INDIA (MARXIST)
Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది: 29.01.2021

# రైతు నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి
# కేంద్రం వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలి

ఆదాని, అంబానీ, కార్పొరేట్ల లాభాల కోసం కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ వామపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. రైతు సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను తీవ్రంగా ఖండిస్తూ వాటిని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షం లేకుండా చేసి, ఏకపక్షంగా రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను ఆమోదింపజేసుకున్నది. ఈ చట్టాలు రైతులకు నష్టం చేయడమే కాకుండా, ఆహారభద్రతకు విఘాతం కలిగిస్తాయి. వీటిని రద్దు చేయాలని కోరుతూ గత 65 రోజులుగా ఢిల్లీ సరిహద్దుల్లో ఎముకలు కొరికే చలిలో కూడా రైతులు శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నారు. సుమారు 155 మంది రైతులు చనిపోయారు. అయినా కేంద్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యధోరణితో వ్యహరించింది. దీంతో జనవరి 26న లక్షలాది మంది రైతులు ఢిల్లీలో ట్రాక్టర్ ర్యాలీకి పూనుకున్నారు. ఈ ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేసి తప్పుదోవపట్టించేందుకు కేంద్రం తీవ్ర ప్రయత్నం చేసింది. రైతులపై టీయర్‌గ్యాస్, లాఠీఛార్జీలను ప్రయోగించి, కాల్పులకు పూనుకున్నది. రైతు నేతలపై అల్లర్లు, విధ్వంసం, హత్యాయత్నం, నేరపూరితకుట్ర తదితర సెక్షన్లతో అక్రమ కేసులను పెట్టింది. ర్యాలీలో బీజేపీకి చెందిన అసాంఘిక శక్తులు చొరబడి ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేసారు. ఎర్రకోటపై జెండా ఎగురవేసింది కూడా బీజేపీ మద్దతుదారుడే. ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్న రైతులను ఉరితీయాలని బీజేపీ ఎంఎల్ఏ ప్రకటించారు. కేంద్రమే ఈ హింసాత్మక ఘటనలకు పాల్పడి రైతులపై రుద్దాలని చూస్తున్నది. రైతుసంఘాల నేతలను బెదిరిస్తున్నది. వారిని దేశం విడిచి పారిపోవద్దని లుకౌట్ నోటీసులిచ్చింది. అయినా రైతులు భయపడకుండా ఈ నల్ల చట్టాలను రద్దు చేసేంతవరకు ఉద్యమాన్ని ఆపబోమని ప్రకటిస్తున్నారు.

ఇప్పటికైనా నరేంద్రమోడీ ప్రభుత్వం భేషజాలకు పోకుండా ఈ వ్యవసాయ నల్ల చట్టాలపై రైతు సంఘాలతో చర్చించి, వాటిని రద్దు చేయాలి. వారిపై పెట్టిన అక్రమకేసులు ఎత్తివేసి, జనవరి 26న ఢిల్లీలో జరిగిన హింసాత్మక ఘటనల వెనక అసలు కుట్రదారులెవరో విచారణ జరపాలని వామపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

**(తమ్మినేని వీరభద్రం)**
రాష్ట్ర కార్యదర్శి